310) కాంభోజి

ప|| ఇన్నాళ్ళు నందునందు నేమి గంటిని | అన్నిటా శరణు చొచ్చి హరి నిను గంటిని ||

చ|| అంగనలపస జిక్కి అలయికలే కంటి | బంగారువెంట దగిలి భ్రమ గంటిని |
ముంగిటిక్షేత్రాలంటి ముంచి వెట్టిసేయ గంటి | అంగపునన్నే చూచి అంతరాత్మ గంటి ||

చ|| చుట్టాల జేరి చూచి ముద్దులవాపుల గంటి | మట్టులేనివయసుతో మదము గంటి |

******************************************************************************



******************************************************************************

వట్టికామములు సేసి వరుస మాయలు గంటి | పట్టి నారాయణయని భక్తి నిను గంటిని ||

చ|| వింతచదువులవల్ల వేవేలుమతాలు గంటి | సంతకర్మముల వల్ల సాము గంటిని |
యింతట శ్రీవేంకటేశ యిటు నాజీవభావము | చింతించి అందులోన నీశ్రీపాదాలు గంటి ||